మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : నంద కిషోర్    సంపుటి : 08    సంచిక : 07    మంగళవారం    03 - 06 - 2025    పేజీలు: 8    వెల: 4

## మంత్రి నాదెండ్లకు అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేశ్



2లో..

## ఎండుతున్న పాక్ డ్యామ్‌లు

- రెండు కీలక డ్యామ్‌లలో సగానికి పడిపోయిన నీటి నిల్వలు
- సాగునీటి సంక్షోభం, ఖరీఫ్‌పై తీవ్ర ప్రభావం పడనుందని ఆందోళన
- ఉగ్రవాదంతో పాకిస్థానే ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని భారత్ గట్టి బదులు

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పహల్గామ్ ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించిన భారత ప్రభుత్వం పాకిస్థాన్ తో గతంలో జరిగిన సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ వ్యూహాత్మక నిర్ణయం ప్రస్తుతం ప్రభావం చూపిస్తోంది. సింధు జలాలను నిలిపివేయడంతో పాకిస్థాన్ లో నీటి కరవు ఏర్పడింది. ఇది పాకిస్థాన్ లో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం




2లో..

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా తెలంగాణ ప్రజలకు విషెస్ తెలిపిన చంద్రబాబు
- తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటేనన్న ఏపీ సీఎం

మన గళం, అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన ట్వీట్ చేశారు. "తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. 11వ


2లో..



# కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి

- ☐ కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం: సీఎం చంద్రబాబు
- ☐ కొల్లేరు అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ☐ పర్యావరణపరంగా కొల్లేరు కీలకమైన సరస్సు అని వెల్లడి
- ☐ అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు





మన గళం, అమరావతి : పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్షించారు.

కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... 'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళుతున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా

2లో..



## మిలటరీ క్యాంపుపై కొండచరియలు

- ముగ్గురు మృతి - ఆరుగురి జాడ గల్లంతు

మన గళం, సిక్కిం: ఈశాన్య భారతంలో వర్షాలు బెంబేలెత్తిస్తున్నాయి. సిక్కింలోని ఛటేన్‌లో మిలటరీ క్యాంపుపై కొండచరియలు విరిగిపడటంతో ముగ్గురు భద్రతా సిబ్బంది మృతిచెందగా.. ఆరుగురి జాడ గల్లంతయింది. ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భారీగా వర్షాలు కురియడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు రక్షణ శాఖ అధికారి

2లో..

## కామాంధుడికి 30 ఏళ్లు జైలు



మన గళం, చెన్నై: తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో చెన్నై కోర్టు సోమవారంనాడు సంచలన తీర్పు ఇచ్చింది. కేసులో నిందుతుడైన జ్ఞానశేఖర్‌ను దోషిగా ప్రకటించిన కోర్టు తాజాగా అతనికి జీవిత

2లో..



## పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహార భోజనం

మన గళం, అమరావతి : పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ తెలిపారు. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్‌కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో ఆయన చేతుల మీదుగానే పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్‌కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం

2లో..

## పవన్ కళ్యాణ్ సినిమా టికెట్ ధరల పెంపునకు ప్రయత్నాలు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సలహా మేరకే ఈ చర్యలు
- ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్‌కు అధికారిక లేఖ అందజేత





మన గళం, అమరావతి : ప్రముఖ సినీ నిర్మాత ఏఎం రత్నం తన భారీ చిత్రం 'హరిహర వీరమల్లు' విడుదల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల సవరణ, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి కోరుతూ అధికారికంగా అడుగులు వేశారు. ఈ మేరకు ఆయన నేడు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) అధ్యక్షుడు భరత్ భూషణ్‌ను

2లో..

## తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జగన్, షర్మిల




మన గళం, అమరావతి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వైసీపీ అధినేత జగన్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సోదర, సోదరీమణులందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని జగన్ ఎక్స్ వేదికగా తెలిపారు. "తెలంగాణ

2లో..

# ఎండుతున్న పాక్ డ్యామ్ లు

మొదటిపేజీ తరువాయి చూపుతోంది. పాకిస్థాన్‌లోని కీలకమైన మంగ్లా (జీలం నదిపై), తర్బేలా (సింధు నదిపై) డ్యామ్‌లలో నీటి నిల్వలు గణనీయంగా పడిపోవడంతో ఖరీఫ్ (వేసవి పంటల) సాగు ప్రమాదంలో పడింది. ఈ రెండు డ్యామ్‌లు పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధ్ ప్రావిన్స్‌లలో వ్యవసాయానికి, జలవిద్యుత్ ఉత్పత్తికి అత్యంత కీలకం. ప్రస్తుత నీటి కొరత ఈ నెలలో ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యే నాటికి మరింత తీవ్రరూపం దాల్చవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన హిమానీనదాల పరిరక్షణపై అంతర్జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, సింధు నదీ బేసిన్ నీటి పంపకాన్ని నియంత్రించే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా నిలిపివేసిందని ఆరోపించారు. సింధు నదీ వ్యవస్థ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) తాజా అంచనాల ప్రకారం, పాకిస్థాన్ మొత్తం నీటి ప్రవాహంలో 21% కొరతను, రెండు కీలక డ్యామ్‌లలో దాదాపు 50% నీటి నిల్వల కొరతను ఎదుర్కొంటోంది. భారత్ నుంచి చీనాబ్ నది ప్రవాహాలు అకస్మాత్తుగా తగ్గడం వల్ల ఖరీఫ్ సీజన్ ఆరంభంలో నీటి కొరత మరింత పెరుగుతుందని ఐఆర్ఎస్ఏ ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, సింధు జలాల ఒప్పందం ఉల్లంఘనకు తమను నిందించడం మానుకోవాలని భారత్ పాకిస్థాన్‌కు స్పష్టం చేసింది. తజికిస్థాన్‌లోని దుషాన్‌బేలో జరిగిన ఐక్యరాజ్యసమితి హిమానీనదాల సదస్సులో కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ.. పాకిస్థానే ఉగ్రవాదం ద్వారా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. "ఈ వేదికను దుర్వినియోగం చేసి, సంబంధం లేని అంశాలను ప్రస్తావించడానికి పాకిస్థాన్ చేసిన ప్రయత్నాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము" అని ఆయన వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



మొదటిపేజీ తరువాయి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, అభివృద్ధి పథంలో సాగాలని కోరుకుంటున్నాను. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడుతూ వికసిత్ భారత్-2047 నాటికి అగ్రస్థానానికి చేరుకోవాలని, తెలుగు జాతి తిరుగులేని శక్తిగా నిలవాలని.. ఇందులో ప్రతి తెలుగు పౌరుడు భాగస్వామి కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని చంద్రబాబు తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.

# మిలటరీ క్యాంపుపై కొండచరియలు

మొదటిపేజీ తరువాయి ఒకరు సోమవారం నాడు ప్రకటన జారీ చేశారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టామని, ఇంతవరకూ మూడు మృతదేహాలను వెలికి తీశామని సదరు అధికారి వెల్లడించారు. నలుగురికి స్వల్ప గాయాలయినట్టు చెప్పారు. జాడగల్లంతైన ఆరుగురి కోసం గాలిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సిక్కింలో గత వారం రోజులుగా ఎడతెగని వర్షాలు కురుస్తుండటంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. తీస్తా నది ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తుండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలను అప్రమత్తం చేశారు. నార్త్ సిక్కింలోని తీంగ్, చుంగ్‌తాంగ్‌లో కొండచరియలు విరిగిపడటంతో పలు రోడ్లు మూసివేశారు. కాగా, అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాలోనూ భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అసోంలోని పలు ప్రధాన నదులు ప్రమాదకరస్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో 20కి పైగా జిల్లాల్లో వరదనీటితో ప్రజలు ఇక్కట్లుపడుతున్నారు. నైరుతి రుతుపవనాలు రావడంతో ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం అరుణాచల్ ప్రదేశ్‌లో నమోదయిన్నట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అవసరమైన సహాయక చర్యలు చేపడుతోందని చెప్పారు.

# కామాంధుడికి 30 ఏళ్లు జైలు

మొదటిపేజీ తరువాయి ఖైదు విధించారు. కనీసం 30 సంవత్సరాలైన జైలు శిక్ష అనుభవించాల్సిందేనని కోర్టు తీర్పు ఇచ్చింది. నేర తీవ్రతను ప్రస్తావిస్తూ జడ్జి ఎం.రాజలక్ష్మి ఈ తీర్పును ప్రకటించారు. ఘటన జరిగిన ఐదు నెలల్లోనే ఈ కేసులో తీర్పు వెలువడటం విశేషం. భారతీయ న్యాయ సంహితలో పలు సెక్షన్లు, ఇన్ఫర్మేషన్ యాక్ట్, తమిళనాడు ప్రొహిబిషన్ ఆఫ్ హెరాస్‌మెంట్ ఆఫ్ ఉమన్ యాక్ట్ కింద జ్ఞానశేఖరన్‌పై మోపిన అభియోగాలు నిరూపణ కావడంతో అతన్ని దోషిగా ప్రకటిస్తూ కోర్టు గత వారం తీర్పు ఇచ్చింది. దీంతో అతన్ని అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు తరలించారు. సోమవారంనాడు కోర్టు తీర్పు నేపథ్యంలో అతన్ని జైలు నుంచి కోర్టు ముందు హాజరుపరిచారు.

అన్నా వర్సిటీ వద్ద బిర్యానీ అమ్ముకునే జ్ఞానశేఖరన్ గత ఏడాది డిసెంబర్ 23వ తేదీ రాత్రి క్యాంపస్‌లోకి చొచ్చుకొచ్చి విద్యార్థిని తన ఫ్రెండ్‌తో మాట్లాడుతుండగా చాటుగా మొబైల్ ఫోన్ నుంచి దానికి రికార్డు చేశాడు. దానిని లీక్ చేస్తానని, విద్యార్థిని తండ్రి, కాలేజీ అధికారులకు పంపుతానని బెదరించారు. అక్కడున ఫ్రెండ్‌ను కొట్టి ఆ విద్యార్థినిని సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. ఆమె ఐడీ కార్డు, తండ్రి ఫోన్ నెంబర్ ఫోటోలు తీసుకుని, తనను కలుస్తూ ఉండమని, లేదంటే వీడియోలు లీక్ చేస్తానని బెదిరించాడు. కాగా, ఈ ఘటనతో విద్యార్థిలోకం భగ్గమంది. రాజకీయ విమర్శలు, ఆందోళనల నేపథ్యంలో కేసును సిట్‌కు అప్పగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది.

# కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి



మొదటిపేజీ తరువాయి చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... "కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

ఈ సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

# పవన్ కళ్యాణ్ సినిమా టికెట్ ధరల పెంపునకు ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ అభ్యర్థనను సరైన పద్ధతిలో, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్ణయించుకున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే నిర్మాత ఏఎం రత్నం ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించి తమ విజ్ఞప్తిని అందజేశారు. ఇటీవల థియేటర్ల మూసివేత కలకలం నేపథ్యంలో, పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. ఇదే సమయంలో టికెట్ రేట్ల పెంపు అంశంపై స్పందిస్తూ, నిర్మాతలు ఎవరికి వారుగా వచ్చి ప్రభుత్వాన్ని కలిసి టికెట్ రేట్ల పెంపును కోరడం కాకుండా, నిర్మాతలు ఫిలిం ఛాంబర్ ద్వారా టికెట్ రేట్ల ప్రతిపాదనలు పంపుకోవాలని సూచించారు. ఈ మేరకు నిర్మాత ఏఎం రత్నం ఫిలిం ఛాంబర్ ను సంప్రదించారు. హరిహర వీరమల్లు' చిత్రం భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో రూపుదిద్దుకుంది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటించారు. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో, టికెట్ ధరల విషయంలోనూ, అదనపు షోల ప్రదర్శనల విషయంలోనూ ముందస్తుగా అనుమతులు తీసుకోవడం ద్వారా ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సినిమాను ప్రదర్శించాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఫిల్మ్ ఛాంబర్‌కు అందిన ఈ వినతి పత్రాన్ని వారు పరిశీలించి, తదుపరి చర్యల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపే అవకాశం ఉంది. ఈ పరిణామంపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహార భోజనం



మొదటిపేజీ తరువాయి లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ గాఅత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదు.

# తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జగన్, షర్మిల

మొదటిపేజీ తరువాయి ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు అందరం ఒక్కటే. రాష్ట్రంలో నియంత పాలనకు, బానిసత్వానికి స్వస్తి చెప్పి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన అందిస్తూ, హస్తమే అభయహస్తంగా 'తెలంగాణ రైజింగ్' నినాదంతో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతూ, అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న గారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్న గారికి,ఇతర కేబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, పార్టీ నేతలకు ప్రత్యేక శుభాకాంక్షలు" అని షర్మిల ట్వీట్ చేశారు.


# మంత్రి నాదెండ్లకు అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేశ్



మన గళం, అమరావతి : నిన్నటి నుంచి ఏపీ వ్యాప్తంగా చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఇది పురోగమన విధానమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. నిన్న ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 18.87 లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయని తెలిపారు. ఎప్పుడు వస్తుందో తెలియని రేషన్ వాహనాల కంటే షాపుల వద్దకు వెళ్లడమే ప్రజలు సౌకర్యంగా భావిస్తున్నారనేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఇక పనులు మానుకుని రేషన్ వాహనాల కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదన్నారు. 15 రోజుల వరకు చౌకధరల దుకాణాల్లో రేషన్ పొందవచ్చని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ అందిస్తామన్నారు. భవిష్యత్ లోనూ ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

మంగళవారం
03 - 06 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలు



మన గళం,కర్నూలు సిటి : నగరంలో జరిగిన వివాహ కార్యక్రమాల్లో తెదేపా నేతలు పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు తిక్కా రెడ్డి తన గన్ మెన్ శ్రీనివాసులు కుమార్తె వివాహ రెసెప్షన్ కార్యక్రమములో పాల్గొన్నారు. అలాగే కెడిసిసి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి ,కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, టూరిజం డైరెక్టర్ షేక్ ముంతాజ్లు ఈ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి

- జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియా పై అవగాహన కు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియా తో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. రోడ్ల మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా. శాంతి కళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.. గూడూరు తహసిల్దార్ లాగిన్ లో 5, 6 రోజుల నుండి ఒక అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లాగిన్ లో 6 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా ఉన్నాయన్నారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13 , కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వద్ద ఒక అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ పేషంట్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కలెక్టర్ కి వినతి– డివైఎఫ్ఐ కర్నూల్ నగరంలోని అనేక ప్రవేట్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ పేషంట్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్న హాస్పిటల్స్ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మండల కార్యదర్శి ప్రకాష్ సహాయ కార్యదర్శి హరికిషన్ రెడ్డి కలిసి ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ ను పరిశీలించామని అక్కడ ఆరోగ్యశ్రీలో చేరిన రోగులకు ఉచితంగా వైద్యం అందించాల్సి ఉండగా రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఓమిని, కిమ్స్, శ్రీ చక్ర, అమేలియో, శ్రీ సహస్ర, యశోద గౌరీ గోపాల్ తదితర హాస్పిటల్స్ డివైఎఫ్ఐ బృందం రోగులతో మాట్లాడి వివరాలు సేకరించామని తెలిపారు. హార్ట్ సర్జరీ, ఆర్తో సర్జరీల కోసం జాయిన్ అయినా ఆరోగ్యశ్రీ పేషెంట్ల నుండి శ్రీ చక్ర, ఓమ్ని, గౌరీ గోపాల్ మరియు డెలివరీ పేషెంట్లను అమీలియా, శ్రీ సహస్ర, అమృత, యశోద హాస్పిటల్స్ ఒక్కొక్కరి కనీసం 10 వేల నుండి 80 వేల వరకు చికిత్సను పట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. కొన్ని హాస్పిటల్స్ మందుల పేరుతో ఎక్విప్మెంట్ పేరుతో మెడికల్ షాపుకు పంపి భారీగా బిల్లులు చేస్తే మరికొన్ని డైరెక్టుగా డబ్బులు కట్టించుకుంటున్నాయని తెలిపారు. సుయాన కలెక్టర్ గారి ఆదేశాలను కూడా లెక్కచేయకుండా ఆరోగ్యశ్రీ పేషెంట్లనుండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోసారి మీటింగ్ పెట్టి డబ్బులు వసూలు చేసే హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పీజీఆర్ఎస్ కు వచ్చిన ఫిర్యాదులలో కొన్ని :

(1)కర్నూలు జిల్లా, క్రిష్ణగిరి మండలం, రామక్రిష్ణాపురం గ్రామ 10 మంది రైతులు పొగాకు %xuజ% కంపెనీ వారు పంట వేయమని చెప్పినారు. వారిమాటల తో పంట వేసినాం. బార్లీ రకం పొగాకు కొంత కంపెని వారు కొన్నారు. మిగిలిన పొగాకును కొనాలని వారిని అడిగితే కొనటం లేదని.కావున దయవుంచి మా పొగాకు పంట కొనుగొలు చేయించి మాకు తగిన న్యాయము చేయ వలసిందిగా మధు ,మారన్న,జగదీష,రాజు కలెక్టర్ ను కోరారు...

(2)కోడుమూరు నుండి కర్నూల్ వచ్చే వాహనాలు 100 అడుగుల రోడ్డు మలుపు జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా ఆ జంక్షన్లో వేగంగా వచ్చి పలు కాలనీలో నుండి వచ్చే వాహనాలను తగులుతూ ప్రమాదకర పరిస్థితులు కల్పిస్తున్నాయని కావున 100 అడుగుల రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయించ వలసిందిగా జిల్లా కలెక్టర్ కు పలు కాలనీవాసులు తరఫున రిచ్ మండ్ కాలనీ వాసులు విజ్ఞాపన పత్రం అందజేశారు...

(3)దిన్నిదేవరపాడు శ్రీ వెంకటేశ్వర గ్రూప్ నివాస సముదాయాలకు 2022 నుండి "కుడా" అప్రూవల్ లేకుండా విక్రయాలు జరపడం జరిగింది. ఆ విధంగా మమ్మల్ని లేఔట్ యజమాన్యాలు మోసగించాయని మాకు కనీస సౌకర్యాలు కలగకుండా అడ్డుపడుతున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇన్ గేట్ ప్రారంభం




మన గళం,కర్నూలు వైద్యం : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇన్ గేట్ ప్రారంభమైంది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, గారి ఆదేశాల మేరకు ఈరోజు వైద్యశాల ఇన్ గేటును ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రి కి వచ్చే పేషెంట్లకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఇన్ గేటు మరియు అవుట్ గేట్ల ద్వారా పేషంట్లకు ఇబ్బంది కలగకుండా రెండు గేట్లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. అవుట్ గేటు మరియు ఇన్ గేటు ద్వారా పేషంట్ల సేవలను ప్రతిష్టంగా అమలు చేయాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు పార్కింగ్ వెహికల్ లొకేషన్ లో ఐడెంటిఫికేషన్ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ పెట్టకుండా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది వెహికల్స్ పార్కింగ్ విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆస్పత్రి సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రపంచ క్లబ్ ఫూట్ దినోత్సవం



మన గళం,కర్నూలు వైద్యం : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సోమవారం ప్రపంచ క్లబ్ ఫ్లూట్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగ్ని ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పీడియాట్రిక్ విభాగంలో క్యూర్ ఇంటర్నేషనల్ ఇండియా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ క్లబ్ ఫూట్ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపం అయిన క్లబ్ ఫూట్ అనేది అత్యంత సాధారణమైన వైకల్యం అని అన్నారు. (వికృతమైన పాదం, అరికాలు నేలపై చదునుగా ఉంచలేని విధంగా మెలితిరిగినది) క్లబ్ ఫూట్ తో బాధపడుతున్న పిల్లలకు సరైన సమయంలో సరైన చికిత్స అందిస్తే నయమవుతుందని అన్నారు. ఈ సమస్య 1,000 మంది పిల్లలలో ఇద్దరికీ మాత్రమే కనిపిస్తుంది. కాబట్టి, తల్లిదండ్రులు సరైన సమయంలో వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలన్నారు. క్యూర్ ఇంటర్నేషనల్ ఇండియా ట్రస్ట్ వారు పేద పిల్లలలో ఎవరికైనా వంకర పాదాలు ఉంటే వారికి ట్రీట్ మెంట్ కొరకు ఆసుపత్రి ఆర్తో ఓపి విభాగం 6 లో ప్రతి సోమవారం మరియు మంగళవారం రోజున ట్రీట్ మెంట్ పొందవచ్చన్నారు. హెల్ప్ లైన్ నెంబర్ 8800015588,8800020503 కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆస్పత్రి సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు, ఆర్తో హెచ్ ఓ డి, డాక్టర్.శ్రీనివాసులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, పీడియాటిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్.ఆనంద్ ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్, మహేష్ క్యూర్ ఇంటర్నేషనల్ ఇండియా ట్రస్ట్ కోఆర్డినేటర్, రేష్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



మన గళం,కర్నూలు రూరల్ : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో అయనను కలిసి కర్నూలు టూ విజయవాడ కు విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకోచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ సందర్బంగా విమాన సర్వీసుల పై చర్చించారు. అనంతరం ఓర్వకల్లు వద్ద డ్రోన్ల తయారీ పరిశ్రమను త్వరగా ప్రారంభించాలని మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎం.పి వినతి పత్రం సమర్పించారు.

## వి.వన్ ఫ్యాషన్ కిడ్స్ వేర్ ప్రారంభోత్సవం



మన గళం,కర్నూలు ఆర్.ఎస్.రోడ్ : నగరంలోని స్థానిక జిప్సన్ కాలనీలో సోమవారం వి.వన్ ఫ్యాషన్ కిడ్స్ వేర్ నూతన బ్రాంచ్ ప్రారంభమైంది. ఈ దుకాణాన్ని వైకాపా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి,ఆయన సతీమణి కెడిసిసి మాజీ ఛైర్ పర్సన్ ఎస్ వి విజయ మనోహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆ దుకాణం యజమాని శ్రీనివాసులుని అభినందించారు. ఇలాంటి బ్రాంచులు మరెన్నో పెట్టాలని, మంచిగా బిజినెస్ జరగాలని అకాంక్షించారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమంలో వైకాపా అనుబంధ విభాగాల అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## అరుదైన అపరేషన్ విజయవంతం చేసిన అమిలీయో వైద్యులు



మనగళం, కర్నూలు : నగరంలోని అమిలీయో ఆసుపత్రిలో అరుదైన గుండె ఆపరేషన్ చేశారు. కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పీ. కోటకొండ గ్రామానికి చెందిన 52 ఏళ్ళ కౌలుట్లమ్మ కు గుండెలో మూడు రంధ్రాలు బ్లాక్ అవ్వగా అమిలీయో ఆసుపత్రి డాక్టర్. బావాజీ బృందం అత్యంత క్లిష్టమైన అపరేషన్ చేసి మూడు వాల్వ్ లను సరిచేశారు. ఈఆపరేషన్ చేసేందుకు ఎనిమిది గంటల సమయం పట్టిందని అమిలీయో ఆసుపత్రి అధినేత డాక్టర్. ప్రసాద్ తెలిపారు. అపరేషన్ విజయవంతం అయి పేషెంట్ పూర్తిగా కొలుకున్నందున నేడు డిశ్చార్జి చేశామన్నారు. క్లిష్టమైన ఆపరేషన్ ను ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చేశామన్నారు. ఇలాంటి ఆపరేషన్లు హైదరాబాద్, బెంగుళూరు లాంటి నగరాల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేస్తారని అలాంటి ఆపరేషన్ కర్నూలు లో చేసి విజయవంతం అయినందున డాక్టర్. బావాజీ బృందాన్ని ఆసుపత్రి యండీ. డాక్టర్. ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్. బావాజీ, డాక్టర్. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి



**– నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప**

మన గళం,కర్నూలు రూరల్ : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీల అమలు చేసి నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు సోమవారం నాడు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూలు తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం కేటాయించి 5 లక్షల రూపాయలు నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం, చదువుతున్న విద్యార్థులకు అమ్మకు వందనం పేరుతో ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అదేవిధంగా 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి నెలకు ?3000 వీటితోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , నెలకు 1500 రూపాయలు , మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీలు అమలు నోచుకో పోవడం పట్ల సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అమరావతి పోలవరం నిర్మాణాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించి ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్పొరేటు వ్యక్తులకు ఎకరా 99 రూపాయల కు లీజుకు ఇస్తూ మరోవైపు నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎందుకు ఇవ్వడం లేదని, నిరుపేదలు అంటే ఇంత నిర్లక్ష్యమా ఆగ్రహం వ్యక్తం చేశారు, అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం పెద ప్రజల నుండి టిడ్కో గృహాలకు డిడీలు తీసుకున్నారు కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకు టిడ్కో గృహాలు ఇవ్వలేదని ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాలలో మౌలికమైన సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు అమ్మకు వందనం ఇవ్వకుండా ఒక సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికలకు ముందు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండాలి నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి సూపర్ సెక్స్ పథకాలు అమలు చేస్తానని హామీ ఇచ్చి తీరా అధికారం చేపట్టిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే భయమేస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని మరి 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తికి హామీ ఇచ్చేటప్పుడు తెలియదా ఇంత ఖర్చవుతుంది అని ప్రశ్నించాడు అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారం చేపట్టిన తర్వాత మాటలతో ప్రజలను మభ్య పెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అయితే చంద్రబాబు విధానాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా సీఎం గారు భయమేస్తుందని చెప్పడం , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు సనాతన ధర్మాన్ని నెత్తికెత్తుకొని ప్రజల యోగక్షేమాలను విస్మరించడం సరికాదని వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు అనంతరం ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, నల్లన్న, నగర నాయకులు కోటమ్మ, విజయ, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, శివ, అఖిలు, ప్రభాకర్, ప్రసాదు, రామాంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.ఖ

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.**

**– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**



మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీమాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులొచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :

1) కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇంటర్ చదివిన మా అమ్మాయికి, అబ్బాయికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ. 2 లక్షల 26 వేలు తీసుకొని మోసగించారని కర్నూలు, అరుంధతి నగర్ కు చెందిన డి . ఉమాబాయి ఫిర్యాదు చేశారు.

2)కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ. 26 వేలు జీతం అని చెప్పి రవి, ధనుంజయ్ లు మా ఇద్దరిని నుండి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సీతారామ నగర్ కు చెందిన టి . గురు పవన్ భరత్, గురు కిశోర్ వర్మలు ఫిర్యాదు చేశారు.

3) కెనడాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ కు చెందిన అభిలాష్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు.

4) చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీఫ్ నగర్ చెందిన హేమంత్ కుమార్, అతని తల్లి పరమేశ్వరి లు కలిసి మోసం చేశారని కర్నూలు ఆదిత్య నగర్ చెందిన శివ రాఘవాచారి ఫిర్యాదు చేశారు.

5) నా భర్త చనిపోయిన తర్వాత అత్త, మామలు నా పుట్టింటి వారు ఇచ్చిన బంగారు ఆభరణాలు, నా భర్త ఆస్తి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిల్లల భవిష్యత్తు గురించి , నా జీవనాధారం గురించి ఆలోచించి న్యాయం చేయాలని కర్నూలు సీతారాం నగర్ కు చెందిన ఎస్. మౌలాబి ఫిర్యాదు చేశారు.

6) విడాకులు ఇవ్వకుండానే మొదటి భర్త కు విడాకులు ఇచ్చినానని చెప్పి , నన్ను పెళ్లి చేసుకొని నా డబ్బులు, బంగారం తీసుకొని నన్ను మోసం చేసి న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, వెంకాయ పల్లె గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఫిర్యాదు చేశారు.

7) కర్నూలు శర్వన్ రియల్ ఎస్టేట్ కు చెందిన ఇషాద్ ఆదిత్య నగర్ లో ప్లాట్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని రూ. 5 లక్షల 50 వేలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన మంజుల ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

## కర్నూలు మండలం పసుపుల మరియు నూతనపల్లి గ్రామంలోని రేషన్ షాపు ప్రారంభించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గు దస్తగిరి

మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీాూ% బొగ్గల దస్తగిరి గారు, కర్నూలు మండలం పసుపుల మరియు నూతనపల్లి గ్రామంలోని రేషన్ షాపు నెంబర్- 28,33,34 షాపులను సందర్శించి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. అలాగే 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల ఇంటి దగ్గరకు వెళ్లి బియ్యం,మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ మండలం తహసిల్దార్ వెంకట రమేష్ బాబు గారు, మరియు వీఆర్వోలు స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

జాతి నిర్మాణానికి యువశక్తి కీలకం

జాతి నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకం అన్నది నిర్వివాదాంశం. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు, సామాజికమైనవి. తద్వారా జాతీయం, అంతర్జాతీయం అయినవి. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథంలో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. యువత మద్యపానం, దూమపానం, మాదక ద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండాఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి , గ్రామాభివృద్ధికి కృషి చేయాలి , యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతున్నాయని తెలుతోంది. అంతేకాదు, రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్టపడుతున్నారు. ఐటీ విప్లవం వల్ల కంపెనీలూ దీన్ని నెమ్మదిగా ప్రోత్సహిస్తున్నాయి. పని వేళలను మార్చుకునే సౌలభ్యాన్నీ ఇస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే 43 శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది...ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. నేటి తరానికి బాధ్యతలు గుర్తు చేసేందుకు, ప్రభుత్వాలు, యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతునే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి. నైపుణ్యాలను తాజా పరచుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అలవరచు కోవడానికి, ఈ సహస్రాబ్ది యువత కృషి చేయక తప్పదు. అందుకు అవసరమైన వసతులను అమర్చడం తమ బాధ్యత అని ప్రభుత్వం, కార్పొరేట్ రంగం, విద్యా వ్యవస్థలు గుర్తించి కార్యోన్ముఖం కావాలి. రేపటి ప్రపంచంలో రాణించడానికి తగు నైపుణ్యాలను అలవరచు కోవాలి. కాలంతోపాటు తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అంది పుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కారా?నాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పనిచేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలిక కాదని యువతరం అనుభవంలో తెలిసి వస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రులవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమ మేధ యుగంలో భారత్ తరహా బట్టీ చదువులకు స్థానం ఉండదు. అలాంటి చదువులతో చేసే ఆనవాయితీ పనులను మనుషులకన్నా యంత్రాలే అత్యంత సమర్థంగా చేయ గలుగుతాయి. నాలుగో పారిశ్రామిక విప్లవానికి సృజనశీల విద్య చోదకశక్తి కానుంది. ఆ విప్లవంలో అగ్రగాములుగా ఎదగాలంటే అభ్యాస, ఆచరణలను అత్యుత్తమంగా మేళవించాలి. అటువంటి ఉత్తమ గుణ సమ్మేళనం జర్మనీ, ఫిన్లాండ్ వంటి దేశాల విద్యా విధానాల్లో కనిపిస్తున్నది. వాటి నుంచి ఇతర దేశాలు నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మొక్కుబడి చదువులు, బట్టీయం చదువులకు మున్ముందు స్థానం ఉండదు. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి విద్యార్థులు చొరవ, సృజన శీలతలను ఇనుమడింప జేసుకోవాలి. వారికి కావలసిన ప్రాతిపదికను తల్లిదండ్రులు, గురువులు, పాలకులు ఏర్పరచాలి. ఆ పని చేసినప్పుడు మాత్రమే యువతరం భారత సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలబడగలుగుతుంది!

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే కోట్ల




మన గళం బేతంచర్ల మండలానికి చెందిన సిమెంట్ నగర్ గ్రామంలో ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని మేనేజ్మెంట్ వారు ఉద్దేశపూర్వకంగా పనులు చేయకుండా మూసివేసిన నేపథ్యంలో,ఆ సంస్థను తిరిగి ప్రారంభించి, కార్మికులకు ఉపాధి కల్పించాలని మరియు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మరియు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలంటూ కార్మికులు యాజమాన్యంపై నిరసనగా ధర్నాకు దిగారు. ఈ ధర్నా కార్యక్రమానికి సంఘీభావంగా, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా హాజరై కార్మికులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఫ్యాక్టరీ మూతపడటం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా మరియు రోడ్డున పడి అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారానే రేషన్ పంపిణీ




మన గళం బేతంచర్ల మండలానికి చెందిన సిమెంట్ నగర్ గ్రామంలో నిలిచిపోయిన రేషన్ షాప్ సేవలు పునః ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి రేషన్ పంపిణీ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులలో రేషన్ పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. కూటమిప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరాలన్నదే మా లక్ష్యం అన్నారు. గ్రామంలోనిగ్రామ ప్రజలకు నిత్యావసర వస్తువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నాం"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించాలి

**– ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .సత్యన్న**



మన గళం,ఎమ్మిగనూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సత్యన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సత్యన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి షరతులు, పూచి లేకుండా బ్యాంకుల ద్వారా హెక్టారకు రెండు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని అన్నారు. కౌలు రైతులు పంటలు వేసుకున్న తర్వాత అతివృష్టి వల్ల , అనావృష్టి వలన కానీ నష్టపోయిన కౌలు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని కౌలు రైతుల ఖాతాల్లోకి నగదును జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ(ఎరువులు, విత్తనాలు) కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని కోరారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు. రైతు భరోసా, ప్రధానమంత్రి కిసాన్ వంటి పథకాలు కౌలు రైతులకు ఎటువంటి షరతులు లేకుండా నేరుగా తమ ఖాతాల్లో నగదు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు నరసింహులు, రాముడు,హనుమంతు, కృష్ణ ఐ.ఎఫ్.టి.యు డివిజన్ కార్యదర్శి బాలరాజు,నాయకులు బాబు,ప్రవీణ్,యోజేష్ పాల్గొన్నారు.

## జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు

**– అన్ని కళాశాలల విద్యార్థుల నమోదు చేయించండి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమిస్తాం

**– పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం**

**ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి**






మన గళం డోన్ ఇల్లు లేని అర్హులైన పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కే రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమవుతున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు డోన్ పట్టణంలో పేద ప్రజలకు పట్టాలు ఇచ్చిన ప్రదేశంలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలంగా స్థానిక నాయకులు అధికారులు ఎంపిక చేయడం పేద ప్రజల పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారికి అన్యాయం చేయడమే అన్నారు దాదాపుగా 20 సంవత్సరాల కాలంలో నాలుగు ప్రభుత్వాలు మారిన రుద్రాక్ష గుట్ట లో లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన పేద ప్రజలకు దుర్మార్గంగా అన్యాయం చేయడం సిగ్గుచేటని ఆరోపించారు గతంలో మాజీ మంత్రి ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం నియోజకవర్గ నలుమూలల ప్రజలకు అందుబాటులో ఉండేలా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రుద్రాక్ష గుట్ట స్థలాన్ని తీసుకొని పేద ప్రజలకి ప్రత్యామ్నాయంగా మరో స్థలాన్ని కేటాయిస్తానని మోసం చేశారని అన్నారు కేంద్రీయ విద్యాలయం నిర్మించాలనుకుంటే పేద ప్రజలకు ఇచ్చిన స్థలాలు కాకుండా అధికార ప్రతిపక్ష రాజకీయ నాయకులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు చాలా ఎకరాలు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకుని విద్యాలయాలు వైద్యశాలను దేవాలయాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు పాలకుల నిర్లక్ష్యానికి పేద ప్రజలు ఏళ్లకు ఏళ్ళు బలవుతూనే ఉన్నారని బలహీనుల పైన బలవంతు లు అధికారం చెల్లాయిస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు పేదల గురించి మాట్లాడుతాడు తప్ప అధికారంలోకి వచ్చినాక వారి గురించి పట్టించుకోడని ఆరోపించారు ఈ కార్యక్రమంలో %జూ×% డోన్ మండల కార్యదర్శి బి నారాయణ, డోన్ పట్టణ, మండల సహాయ కార్యదర్శులు ఎన్.కె రామ మోహన్, ఎస్ హుస్సేన్ పీరా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్ చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ ఏఐటీయూసీ డోన్ అధ్యక్ష, కార్యదర్శులు అన్వర్, అబ్బాస్ ఏఐవైఎఫ్ డోన్ పట్టణ అధ్యక్షుడు రజాక్ ఏఐఎస్ఎఫ్ డోన్ మండల కార్యదర్శి మనోజ్ ఏపీ మహిళా సమాఖ్య మండల పట్టణ అధ్యక్షులు లక్ష్మీదేవి మాధవి, ఏపీ రైతు సంఘం కార్యదర్శి సుధాకర్, పార్టీ శాఖ కార్యదర్శులు బాలమద్దయ్య కొండయ్య, పాపారాయుడు, రంగస్వామి, మనోహర్, సిపిఐ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం పోస్టల్ బ్యాంకు ఖాతాలకు ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎన్పిసిఐ లింకేజ్ పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం, ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే జీఎస్ డబ్లుఎస్ డిపార్ట్మెంట్, పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ సిబ్బంది, అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదును ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ సౌకర్యం కలదని తెలిపారు. అందుకు ఆధార్ సీడింగ్ (ఎన్పిసిఐ మ్యాపింగ్) కానీ వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు ను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# బంగారం ధర మళ్లీ తగ్గింది..



మన గళం, దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. నేడు బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం తులం బంగారం ధర లక్షకి చేరువలో 97 వేలకి పైగా ట్రేడవుతుంది. గత వారంలో హెచ్చుతగ్గులు చూసిన బంగారం ధర నేటికీ ఎలాంటి మార్పు లేకుండా స్వల్ప తేడాతోనే కొనసాగుతూ వస్తోంది. జూన్ రెండో తేదీ సోమవారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,450 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల రేటు రూ.97,300 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.హైదరాబాద్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

వరంగల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.ఖమ్మంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.నిజామాబాద్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. భారతదేశం – నేటి వెండి ధర గ్రాము రూ.110.80లు కాగా, కిలో వెండి ధర రూ.1,10,800లుగా ఉంది.

# జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మాలేరియా మాసోత్సావాలను విజయవంతం చేయండి




**– క్షయ నిర్మూలనపై అందరికీ అవగాహన కల్పించండి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించే మాలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మాలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మలేరియా నివారించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సావాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక టీ కప్ నీటిలో కూడా మలేరియా జీవి పుట్టే అవకాశం ఉందని అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వెక్టార్ హైజీన్ యాప్ లో ఎఎన్ఎంలు అపరిశుభ్రంగా ఉన్న ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంఎల్హెచ్పి సిబ్బంది నిర్వహిస్తున్న హెచ్2ఎస్ నీటి పరీక్షలను ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ సెక్రటరీ సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియాను పూర్తి స్థాయిలో నివారించడానికి గాను అన్ని పిహెచ్సి కేంద్రాల్లో ర్యాపిడ్ కిట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టి. బి. ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి



మనగళం, నంద్యాల :నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## కూల్‌గా ఉండే అయ్యర్ మ్యాచ్ అనంతరం ఆ ప్లేయర్ పై ఫైర్ అయ్యాడు



మనగళం, ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో పంజాబ్ కింగ్స్ ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 41 బంతుల్లో అజేయంగా 87 పరుగులు చేసి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. అయితే శశాంక్ సింగ్ పరుగుల మధ్య అవుట్ కావడం పై అయ్యర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. జూన్ 3న పంజాబ్ కింగ్స్ ఫైనల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 క్వాలిఫయర్ 2లో ముంబై ఇండియన్స్‌పై పంజాబ్ కింగ్స్ ఘనవిజయం సాధించి ఫైనల్‌కు చేరింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కేవలం 41 బంతుల్లో అజేయంగా 87 పరుగులు చేసి తన జట్టును విజయవంతంగా లక్ష్యం చేరుకోవడంలో ముందుండి నడిపించాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ అనంతరం, జట్టు విజయాన్ని ఆనందంగా జరుపుకుంటుండగా, కెప్టెన్ అయ్యర్ మాత్రం స్పష్టంగా అసంతృప్తిగా కనిపించాడు. పంజాబ్ కింగ్స్ విజయానికి ముద్రవేసిన సమయంలో, 17వ ఓవర్లో ఒక అపశకునం చోటుచేసుకుంది. శశాంక్ సింగ్ మిడ్-ఆన్ దిశగా బంతిని కొట్టి రెండో ఎండ్‌కు పరుగెత్తాడు. మొదట అతను క్రీజ్‌లో సురక్షితంగా చేరినట్టు అనిపించింది. కానీ రీప్లేల్లో అతను నడుస్తూ వెళ్ళినట్లు, డైవ్ చేయకుండా ప్రయత్నం చేయకపోవడం వల్ల కేవలం కొద్దినిమిషాల తేడాతో అవుట్ అయ్యాడు. అతను కేవలం రెండు పరుగులకే అవుట్ అయ్యాడు. ఈ సన్నివేశంపై కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కోపంతో భగ్గుమన్నాడు. మ్యాచ్ అనంతర వేడుకల సమయంలో కూడా అతను శశాంక్‌ను పక్కకు తీసుకొని గట్టిగా మాట్లాడుతున్నట్టు కనిపించాడు. అతని ముఖం కోపంతో ఉంది. పరుగులు తీరికగా వేయడం వల్ల జరిగిన అవుట్ పై అయ్యర్ అసంతృప్తిగా ఉన్నాడు. టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఇందులో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. ఈ ఇద్దరు ఆటగాళ్ళు తమ బ్యాట్‌లతో 44-44 పరుగులు చేశారు. అనంతరం పంజాబ్ కింగ్స్ రికార్డ్ ఛేదన చేసి, ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. పంజాబ్ కింగ్స్ 19 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి 6 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అజేయంగా 87 పరుగులతో వెలుగులు నింపాడు. అతనికి ప్రియాంశ్ ఆర్య, జోష్ ఇంగ్లిస్ మరియు నేహల్ వధేరా నుంచి కూడా మంచి సహకారం లభించింది.

## మూడు వికెట్లతో చెలరేగిన ఢిల్లీ బౌలర్!




మనగళం, కింగ్ విరాట్ కోహ్లీ 18 నంబర్ జెర్సీని ధరించిన ముఖేష్ కుమార్, ఇంగ్లాండ్ లయన్స్‌పై జరిగిన అనధికారిక టెస్ట్‌లో మూడు కీలక వికెట్లు తీశాడు. టామ్ హైన్స్, మాక్స్ హోల్డెన్‌లు శతకాలు చేసినా, భారత బౌలర్లు సమయానికి వికెట్లు తీయడంతో లయన్స్ జట్టు ఒత్తిడిలో పడింది. ముఖేష్ బౌలింగ్‌లోని అర్థవంతమైన లెంగ్త్, లైన్ విశ్లేషణకు ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ ప్రదర్శనతో భారత యువ బౌలింగ్ విభాగం లోతు చూపించగలిగింది. విరాట్ కోహ్లీ, భారత క్రికెట్‌లో 18వ నంబర్ జెర్సీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన స్టార్ ఆటగాడు, ఇంగ్లాండ్ టూర్ కోసం జట్టు ప్రకటించడానికి కొన్ని రోజుల ముందు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. అతని పదవీకాలంలో ఎంతో గౌరవం పొందిన 18వ నంబర్ జెర్సీ ఇప్పుడు పేసర్ ముఖేష్ కుమార్ ధరించడం విశేషం. ఇటీవల జరిగిన నాలుగు రోజుల అనధికారిక టెస్ట్‌లో ఇండియా 'ఎ' జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు ఆకర్షణీయ ప్రదర్శన చూపించగా, ముఖ్యంగా ముఖేష్ కుమార్ తన పేస్‌తో ప్రత్యర్థి జట్టును దెబ్బతీశాడు.ఈ మ్యాచ్ చివరి రోజు, లంచ్ సమయానికి ఇంగ్లాండ్ లయన్స్ 75 ఓవర్లలో ఐదు వికెట్లకు 333 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ సెంచరీతో కొనసాగుతున్న టామ్ హైన్స్ 208 బంతుల్లో 142 పరుగులతో క్రీజ్‌లో ఉండగా, డాన్ మౌస్లీ (2) అతనికి తోడుగా ఉన్నాడు. లయన్స్ ఇంకా 224 పరుగుల వెనుకంజలో ఉంది. భారత బౌలర్ ముఖేష్ కుమార్ తన బౌలింగ్‌ను చాలా చురుకుగా ఉపయోగించుకుంటూ మూడు కీలక వికెట్లను పడగొట్టాడు. వారు మాక్స్ హోల్డెన్ (101), జేమ్స్ రెవ్ (8), రెహాన్ అహ్మద్ (3). ముఖేష్ తన లెంగ్త్‌ను అద్భుతంగా అంచనా వేసి బౌలింగ్ చేశాడు. హోల్డెన్ తన బ్యాట్‌ను ఆఫ్-స్టంప్ వెలుపల ఉంచి ధ్రువ్ జురేల్‌కు క్యాచ్ ఇచ్చాడు. రెవ్, ముఖేష్ వేసిన నిటారుగా వచ్చిన బంతికి లెగ్ బిఫోర్‌లో పడ్డాడు. అహ్మద్ వేసిన బంతిని రెండో స్లిప్‌లో సర్ఫరాజ్ ఖాన్ అద్భుతంగా పట్టాడు. హైన్స్ మరియు హోల్డెన్ కలిసి మూడో వికెట్‌కు 181 పరుగులు జోడించి ఇంగ్లాండ్ లయన్స్‌ను మోయబలమైన స్థితికి తీసుకువచ్చారు. కానీ 14 పరుగుల వ్యవధిలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయిన లయన్స్ జట్టు పరుగుల ఆధిక్యాన్ని కోల్పోయింది. మాక్స్ హోల్డెన్ ఈ మ్యాచ్‌లో తన ఎనిమిదో ఫస్ట్ క్లాస్ సెంచరీని అందుకున్నాడు. ఇంగ్లాండ్ ఖ19 మాజీ కెప్టెన్, పేసర్ అంగస్ ఫ్రేజర్ ప్రభావం ఉన్న హోల్డెన్, 99 బంతుల్లో సెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. ఆసక్తికరంగా, 26 ఏళ్ల ఈ ఎడమచేతి బ్యాటర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో గత ఏడు ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీ కూడా చేయలేదు. అతను శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో ఫైన్ లెగ్ వైపు సింగిల్ తీసి సెంచరీ అందుకున్నాడు. మరోవైపు, భారత మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ శిష్యుడు అయిన టామ్ హైన్స్ తన స్థిరత్వాన్ని చూపిస్తూ వికెట్ పడకుండా నిలబడి, ఇంగ్లాండ్ లయన్స్‌కి మరింత నష్టం జరగకుండా చూసుకున్నాడు. ఇండియా ఎ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 557 పరుగులు చేసింది. ప్రత్యుత్తరంగా ఇంగ్లాండ్ ఎ జట్టు 75 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి

## క్వార్టర్ ఫైనల్లో స్వియాటెక్



మనగళం, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌శ్లామ్ టెన్నిస్ టోర్నమెంటులో టైటిల్ ఫేవరేట్లలో ఒకరైన ఇగా స్వియాటెక్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పటికే మూడు సార్లు ఫ్రెంచ్ టైటిల్ విజేత అయిన స్వియాటెక్ ఈ సారి కూడా టైటిల్‌ను దక్కించుకుని రికార్డు సృష్టించాలనుకుంటోంది. అయితే ఆదివారం ఎలెనారిబాకినాతో జరిగిన పోరులో విజయం అంత సులంగాలభించలేదు. తొలిసెట్‌ను 1 6తో చేజార్చుకుని రెండో సెట్‌లో కూడా సర్వీస్ బ్రేక్‌తో వెనుకబడి ఉన్న స్వియాటెక్ ఆ తర్వాత పుంజుకుని రెండో సెట్‌ను 6 3తేడాతో దక్కించుకుంది. హెూరాహెూరీగా సాగిన మూడో సెట్‌లో ఒక దశలో 45గేమ్‌లతో వెనుకబడి ఓటమి ఖాయమని అనుకొంటున్న సమయంలో అనూహ్యంగా పుంజుకొని 7 5తేడాతో ఆ సెట్‌ను దక్కించుకుని క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్లో స్వియాటెక్ ఉక్రెయిన్ క్రీడాకారిణి ఎలీనా స్విట్లోనాను ఎదుర్కోనుంది. ప్రీక్వార్టర్ ఫైనల్లో స్విట్లోనా నిరుటి రన్నరప్ జాస్మిన్ పౌలోనీని ఊహించని రీతిలో 46 76,(86), 61తేడాతో ఓడించిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మ్యాచ్‌లో విజయం సాధించడాన్ని తాను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానని మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ స్విట్లోనా వ్యాఖ్యానించిందంటే మ్యాచ్ ఎంత హెూరాహెూరీగా సాగిందో అర్థమవుతుంది.

## ఓటమి బాధతో కన్నీరు మున్నీరు అయిన ముంబై కెప్టెన్




మనగళం, ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో ముంబైపై పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్ అజేయ ఇన్నింగ్స్‌తో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. మరోవైపు ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా కీలక దశలో నిరాశపరిచాడు. ఈ ఓటమితో హార్దిక్ కన్నీళ్లు పెట్టుకున్నట్లు అభిమానులు భావిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌కు ముందే విజయం సాధించిన పంజాబ్ కింగ్స్, మొత్తం 19 ఓవర్లలో 5 వికెట్లకు 207 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ఎంతో నమ్మకంగా ఉందని ప్రూవ్ చేయగా, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాత్రం మరోసారి కీలక దశలో విఫలమై నిరాశను మిగిల్చాడు. పంజాబ్ కింగ్స్ చేతిలో ముంబై ఇండియన్స్ ఓడిపోయిన తరువాత, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీవ్ర నిరాశకు లోనయ్యాడు. శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్ జట్టు ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధిస్తూ ఐదు వికెట్ల తేడాతో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ గెలుపుతో పంజాబ్ జట్టు 2014 తర్వాత మళ్లీ ఫైనల్‌కు అర్హత సాధించగా, జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో టైటిల్ కోసం పోటీ పడనుంది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 41 బంతుల్లో ఎనిమిది సిక్సర్లతో 87 నాటౌట్ పరుగులు చేసి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. అతనికి మంచి భాగస్వామిగా నిలిచిన నెహాల్ వధేరా 29 బంతుల్లో 48 పరుగులు చేశాడు. ఈ ఇద్దరూ కలిసి 7.5 ఓవర్లలోనే 84 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. మ్యాచ్ ప్రారంభంలో జోష్ ఇంగ్లిస్ కూడా 21 బంతుల్లో 38 పరుగులు చేయడం ద్వారా కీలక ప్రదర్శన ఇచ్చాడు, ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా ఓవర్లో ఒక్కసారిగా 20 పరుగులు తీసి ముంబైపై ఒత్తిడి పెంచాడు. మరోవైపు, ముంబై బ్యాటింగ్‌లో తిలక్ వర్మ (44), సూర్యకుమార్ యాదవ్ (44) చక్కటి ఇన్నింగ్స్‌లు ఆడారు. ఓపెనర్ జానీ బెయిర్‌స్టో 24 బంతుల్లో 38 పరుగులు చేయగా, తిలక్‌తో కలిసి రెండో వికెట్‌కు 51 పరుగులు, అనంతరం సూర్యకుమార్‌తో మూడో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. చివర్లో నమన్ ధీర్ 18 బంతుల్లో 37 పరుగులతో వేగంగా ఆడటంతో ముంబై 203 పరుగుల భారీ స్కోర్‌ను అందుకుంది.పంజాబ్ బౌలింగ్ విభాగంలో అజ్మతుల్లా ఒమర్జాయ్ అత్యుత్తమ ప్రదర్శనతో 4 ఓవర్లలో 2 వికెట్లు తీసి 43 పరుగులు ఇచ్చాడు. కైల్ జామిసన్, వైశక్ విజయ్ కుమార్ చెరో వికెట్ పడగొట్టగా, లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కూడా 1 వికెట్ తీసాడు. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌కు ముందే విజయం సాధించిన పంజాబ్ కింగ్స్, మొత్తం 19 ఓవర్లలో 5 వికెట్లకు 207 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ఎంతో నమ్మకంగా ఉందని ప్రూవ్ చేయగా, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాత్రం మరోసారి కీలక దశలో విఫలమై నిరాశను మిగిల్చాడు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్
- అరుణాచలంలో ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనాలు ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్





మనగళం, కర్నూలు ఆర్యవైశ్యులకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రి దంపతులు అరుణాచల స్వామి, అపీత కుచాంబ దేవి దర్శనం చేసుకున్నారు. అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఆ తర్వాత వాసవీ నిత్య అన్నదాన ట్రస్టు భవనాలను మంత్రి ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అరుణాచలం లాంటి గొప్ప పుణ్యక్షేత్రంలో వాసవీ అమ్మవారి నిత్య అన్నదాన ట్రస్టు భవనాలను ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామి అమ్మవార్లను మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందువరుసలోనే ఉంటారన్నారు. ఆపద సమయాల్లో ప్రజలకు అండగా ఉండేందుకు ఆర్యవైశ్య సంఘాలన్నీ ముందుకొస్తాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో సైతం ఆర్యవైశ్యులు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల ప్రజలకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి టి.జి భరత్ అన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఎక్కడకు వెళ్లినా ఆర్యవైశ్యులంటే దివంగత నాయకులు రోశయ్య తర్వాత తన తండ్రి టి.జి వెంకటేష్ గుర్తొస్తారన్నారు. రోశయ్య సైతం ఆర్యవైశ్యుల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత టి.జి వెంకటేష్‌పై పెట్టారని ఆయన గుర్తుచేశారు. ఎంతో విలువైన ఆర్యవైశ్యుల భూములు కబ్జాలకు గురవ్వకుండా తన తండ్రి టి.జి వెంకటేష్ కాపాడారని తెలిపారు. ఆర్యవైశ్యులు ఎక్కడున్నా వారికి ఏ కష్టమొచ్చినా తన తండ్రితో పాటు తాను కూడా అండగా ఉంటానని మంత్రి టి.జి భరత్ హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా దొరకదన్నారు. ప్రజాసేవ చేస్తున్నందుకే ఆ దేవుని ఆశీస్సులు తమపై ఉన్నాయని తాను నమ్ముతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అరుణాచలంలో ఆర్యవైశ్యుల నిత్య అన్నదాన ట్రస్టు భవనాలు ఎంతో బాగున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్త, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్, వాసవీ సత్ర సమూదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘాల అధ్యక్షుడు శభరీష్, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



మనగళం, కర్నూలు :ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలకు సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన విన్నపాల్లో కొన్ని

1. నగరంలోని ముఖ్య కూడళ్లలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష, సి.హెచ్. శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు.
2. శ్రీనివాస నగర్ నందు కుక్కల బెడద ఎక్కువైందని స్థానికులు దాసన్న ఫిర్యాదు చేశారు.
3. ఎఫ్‌సిఐ కాలనీ-1 నందు జీడి దీపాలు మరమ్మతులు చేపట్టాలని స్థానికుడు ఆర్.శ్రీనివాసరావు విన్నవించారు.
4. జొహారపురం ఇందిరమ్మ కాలనీ నందు డ్రైనేజీ మీరు సక్రమంగా ప్రవహించడం లేదని స్థానికుడు సి.వెంకటరమణ ఫిర్యాదు చేశారు.
5. ఏ. క్యాంపు భారత్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుభాషిణి, సరోజమ్మ, సుశీలమ్మ విన్నవించారు.
6. కృష్ణ నగర్ ఐటిసి వద్ద ఓపేన్ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సంకల్ప సాయి స్వామి నగర్ వాసులు జి.రామకోటయ్య, పి.శివప్రసాద్ కోరారు.
7. ఈ నెల 7న బక్రీద్ సందర్భంగా ఈద్గాల్లో శుభ్రత పనులు చేపట్టాలని మన్సూర్ బాష, అబ్బాస్, తదితరులు విన్నవించారు.

# అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు.ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి సిపిఐ డిమాండ్




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈరోజు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు.ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి. అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలని అమలు చేయాలని, కోడుమూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఇంద్రజిత్ గుప్తా నగర్ కాలిని నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వో వెంకటేష్ నాయక్ గారికి వినతిపత్రం అందజేశారు..ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బి.రాజు సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు సులోచనమ్మ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్న రాముడు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధు, నాయకులు చిన్న తదితరులు పాల్గొన్నారు

# యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

మనగళం, కర్నూలు :యోగాంధ్ర మాసోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం స్థానిక దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ పాఠశాల మైదానంలో, మెప్మా విభాగం అధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు యోగాంధ్ర చైతన్య ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ విజేతగా జె.స్వప్న, ద్వితీయ విజేతగా ఎస్.రాజేశ్వరి, తృతీయ విజేతగా జి.భవన గెలుపొందగా, వారికి కమిషనర్ బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న వారందరికీ సైతం బహుమతులు అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ జీవితంలో యోగాను ఓ భాగంగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగా మాసోత్సవ కార్యక్రమాల్లో జనం పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టౌన్ మెప్మా ప్రాజెక్ట్ మిషన్ అధికారి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కా రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోడుమూరు ఎమ్మెల్యే



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కా రెడ్డి గారి 57 వ జన్మదినం సందర్భంగా ఆయనకు, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారు పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, తిక్కారెడ్డి గారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నానని భవిష్యత్తులో ఆయన మంచి పదవులు చేపట్టాలని, ఆభగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు తిక్క రెడ్డి గారికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310